# వెబ్ లో తెలుగువెలుగులు

**వికీపీడియా** ఒక స్వతంత్ర స్వేఛ్ఛా విజ్ఞాన సర్వస్వం. ఇది అనేక మంది పాఠకుల యొక్క సమిష్టి కృషితో తయారు చేయబడుతోంది. దాదాపు 25 వేల తెలుగు వ్యాసాలతో అన్ని భారతీయ భాషల వికీపీడియాల కంటే తెలుగు వికీపీడియా (ముద్దుగా **తెవికీ**) ముందంజలో ఉంది. కొత్త వ్యాసాలు రాయడానికి మరియు ఉన్న వ్యాసాలని మెరుగుపరచడానికి ముందుకు రమ్మని తెవికీ మిమ్మలని ప్రోత్సహిస్తుంది.

**http://te.wikipedia.org**

వందలాది మంది ఇప్పుడు తెలుగులో బ్లాగులు రాస్తున్నారు. బ్లాగు అంటే ఒక రకంగా ప్రపంచానికి తెరిచిఉంచిన మీ డైరీ. మీ ఆలోచనలు, అభిప్రాయాలు, అనుభూతులు ఇలా అందరితో పంచుకోవాలనుకుంటున్నదేదైనా మీ బ్లాగులో రాసుకోవచ్చు. తెలుగులో బ్లాగు మెదలుపెట్టడానికి మీకవసరమైన సహాయం అందించడానికి **తెలుగుబ్లాగు** సమూహం ఎప్పుడూ సిద్ధం.

**http://groups.google.com/group/telugublog**

తెలుగు బ్లాగర్లందరూ రాసే టపాలన్నింటిని ఒకేచోట చదవుకోడానికి **కూడలి** మీకు తోడ్పడుతుంది.

**http://veeven.com/koodali**

కంప్యూటర్లో తెలుగు ఎలా రాయాలి అని ఆలోచిస్తున్నారా? ఇందుకు అనేక సాధనాలు ఉన్నాయి. వాటిలో **లేఖిని** ఒకటి. దీని ద్వారా తెలుగునే ఇంగ్లీష్ స్పెల్లింగులతో టైపుచేసి, తెలుగు లిపిని పొందవచ్చు. **http://lekhini.org**